


తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



## విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు

# పౌష్టికాహారం అందించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా





**వరంగల్‌ప్రతినిది,నవంబర్ 23 (తరంగాలు):**ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని ,విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు పౌష్టికాహారం అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా అన్నారు.శనివారం ప్రభుత్వ పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకం ఏ విధంగా అమలవుతుందనే తీరు పైన వరంగల్ మండలంలోని మట్టేవాడ,గిర్మాజీ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ ఆకస్మిక తనిఖీలో భాగంగా మట్టేవాడ హై స్కూల్, గిర్మాజిపేట హైస్కూల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్స్ బాక్స్ ను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.అందులో ఉన్న కంప్లైంట్స్ ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి అందులో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో ఆహార విషయంలలో సరిగా వండడం లేదని, వచ్చిన కంప్లైంట్స్ ని పరిశీలించి అందుకు గల కారణాలను పరిశీలించవలసిందిగా డిఈఓ జగదీశ్వర్ ను అదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీ లో జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో మౌలిక వసతులు పరిశీలించి పాఠశాలల్లో చుట్టు పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడానికి గమనించి చుట్టు పరిసరాలలో శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.పాఠశాల పరిసర ప్రాంతాలలో నీటి ట్యాంక్ లీకేజీని గమనించి లికేజిని అరికట్టుటకు నివేదికలు సమర్పించి నీటి వృదాను అరికట్టాలని సూచించారు.పాఠశాల క్లాస్ రూమ్లను పరిశీలించి విద్యార్థులతో వారి భవిష్యత్తు లో మీరేం అవ్వాలనుకుంటున్నారు అనే అంశం పై పిల్లల యొక్క భవిష్యత్తు ఆలోచనల పైన పిల్లలతో కలెక్టర్ సంభాషించారు.పాఠశాలలోని వంటగదిని,వంట సామాగ్రి నిల్వలు గదిని పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.పిల్లల కోసం తయారు చేసిన మధ్యహ్నం భోజనం ను పరిశీలించారు.పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించుటకు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీల్లో వరంగల్ తాహాసిల్దార్ ఇక్బాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యజమాన్యం వారి వెంట ఉన్నారు.











# విస్డం పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన

# దినోత్సవ వేడుకలు






**పర్వతగిరి,నవంబర్23(తరంగాలు):** మండల కేంద్రంలోని విస్డమ్ పాఠశాలలో స్వయం పరిపాలన వేడుకలు విద్యార్థుల ఆనందోత్సవాలు, కోలాహాల మధ్య అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు లయన్స్ క్లబ్ పర్వతగిరి శాఖ చైర్మన్ చిదురాల వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా మారడానికి విద్య అతి ముఖ్యమని, చదువుతోపాటు సహ పాఠ్య కార్యక్రమాలు ఆటలు,పాటలు, సాంస్కృత కార్యక్రమాలు,పాఠశాలలో జరిగిన స్వయం పరిపాలన దినోత్సవం లాంటివి విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదగడానికి పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం అతి ముఖ్యమని,భారతదేశంలో ఎందరో మహనీయులు ఉన్నారని ఉదహరిస్తూ వివేకానంద స్వామిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో





ఉన్నతంగా ఎదగాలని సూచించారు. తదనంతరం పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థులను చదువులో ఉన్నతంగా తీర్చిదిద్దడమే కాకుండా, నైపుణ్యాలు పెంచుకోవడం కొరకు ప్రతి సంవత్సరం పాఠశాలలో వివిధ రకాలైన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల సర్వతో వ ు ు ఖా బి వృ ద్ధి కి తోడ్పడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో 45మంది విద్యార్థిని,విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి వాళ్ళ తోటి చిన్నారులకు పాఠ్యాంశాలను బోధించారు. దీనిలో ఒకరోజు ప్రిన్సిపాల్ గా మోక్షజ్ఞ,డిఈఓ గా వర్ధన్, ఎంఈఓ గా శశిత్ సాయి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్లు సుధాకర్, శ్రీనివాస్,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మెమెంటోలు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

### ప్రియాంక గాంధీ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసిన

## యూత్ కాంగ్రెస్ నేత యాకాంతం



**వర్ధన్నపేట,23నవంబర్(తరంగాలు):** కేరళ లోని వయనాడ్ పార్లమెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల వర్ధన్నపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం కుల్ల యాకాంతం ఒక ప్రకటన విడుదల చేశారు.మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరంగేట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల,నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరోమారు నిరూపితం అయిందన్నారు.అదే విధంగా ఝార?ండ్ లో తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క రాజకీయ వ్యూహ రచన సైతం ఫలించిందన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి న్యాయ బద్ధంగా గెలవలేదని ఆరోపించారు.దీనికి నిదర్శనమే ఎంతో విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటంతో తెలుస్తుందని అన్నారు.రాజ్యాంగ పరిరక్షణకు గాంధీ కుటుంబంతోనే సాధ్యమని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు.ప్రియాంకా గాంధీకి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల తరఫున యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### ఎమ్మార్పీఎస్ దుగ్గొండి మండలం అధ్యక్షులుగా

## గూడెపు అమరేందర్ నియామకం

**నర్సంపేట ఆర్సి నవంబర్ 23 (తరంగాలు):**దుగ్గొండి మండలం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దళిత రత్న కేదాశి మోహన్ ఆదేశాలమేరకు నర్సంపేట నియోజకవర్గఇన్చార్జ్ ఆకులపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో దుగ్గొండి మండలం ఎంఆర్పిఎస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ కమిటీ నియమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్రైమేట్ మండల కమిటీని నియమించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా గూడెపు అమరేందర్, ఉపాధ్యక్షులుగా అనుభూతుల శివకుమార్, అధికార ప్రతినిధి నల్ల బాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోలగాని కిరణ్, లను నియమించడం జరిగింది. కమిటీని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్రైమే%శీ%ట్, మాట్లాడుతూ జిల్లా కమిటీలు, నియోజకవర్గ కమిటీలు, మండల కమిటీలు, గ్రామ కమిటీలు, పూర్తిస్థాయిలో వేసి ఎమ్మార్పీఎస్ బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా యువసేన అధ్యక్షులు కేదాసి ప్రేమ్ కుమార్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ముల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు





# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో

# ఘనంగా కార్పేడియం 2కే 24 వేడుకలు






**పాలేరు ఆర్సీ,నవంబర్ 23(తరంగాలు):**శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ నందు కార్పేడియం 2కే 24 వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నేటి సమాజంలో సాంకేతిక నైపుణ్యాలతో పాటు సాంస్కృతిక,సామాజిక అంశాలపై అవగాహన చాలా ముఖ్యమని, అందుకు ఇలాంటి కార్పోడియం వేడుకలు దోహదపడతాయని తెలిపారు. కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థికి విద్యతో పాటు కళాశాల పట్ల ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేయటానికి మానసిక ఉల్లాసానికి దోహదపడేటటువంటి క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థి అన్ని రంగాలుగా అభివృద్ధి చెందడానికి దోహద పడుతుంది అని దానికి శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది అన్నారు. కళాశాల డైరెక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా తమలో ఉన్నటువంటి కళాత్మక నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని తద్వారా వారు మానసిక ఉత్తేజంతో వివిధ అంశాలపై సరైన రీతిలో శిక్షణ పొందడానికి అవకాశం లభిస్తుంది అన్నారు, దానికి అనుగుణంగా మూడు రోజులుగా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రకాలుగా సిద్ధం చేయడానికి ఇది సరైన వేదిక అని, విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇదే సరైన సమయం అని తెలిపారు. కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర శ్రమ కేవలం విద్యనార్దించడంతో అనే కాకుండా మానసిక ఉల్లాస కార్యక్రమాలకు తగిన సమయాన్ని కేటాయించడం ద్వారా అనేక అధునాతన అంశాలపై తక్కువ సమయంలోనే జ్ఞానాన్ని పొందవచ్చునని తెలిపారు. కళాశాల ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ కానుగంటి మాట్లాడుతూ మా కళాశాల నుంచి చదువు పూర్తి చేసుకొని వెళ్లే ప్రతి విద్యార్థి కి అత్యుత్తమ




ప్లేసెమెంట్ మంచి వేతనంతో కూడినది ఇవ్వాలనే కృతనిచ్చయమ్ తో ఉన్నామని,దానికి తగినవిధంగా మొదటి సంవత్సరం నుంచే శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన్ రచించిన ఇంటర్నెట్ అఫ్ థింగ్, సైబర్ సెక్యూరిటీ , ఈ సి ఈ విభాగ అధిపతి డాక్టర్ రాజేష్ రచించిన సిగ్నల్స్ అండ్ సిస్టమ్స్ పలు పుస్తకాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి . తదనంతరం వివిధ కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది . ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, హెచ్ ఓ డి లు కృష్ణ ప్రసాద్, కుమార్ , హరి ప్రసాద్, చిరంజీవి , శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డీన్ వర్మ , ఎజిఎం గోపాలకృష్ణ, జిఎం కృష్ణ, రీజనల్ ప్రిన్సిపల్ రత్నాకర్, ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు పంట అవశేషాలను కాల్చవద్దు



**భూమిలో సేంద్రీయ కర్బన శాతం తగ్గి కొంతకాలానికి భూమి నిస్సారంగా మారుతుంది .**

**వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎడిఎ సరిత,కూసుమంచిఎ ఓరామడుగు వాణి**

**పాలేరు ఆర్సీ .23 నవంబర్ (తరంగాలు ).**కూసుమంచి మండలంలోని జుజ్జులరావుపేట గ్రామంలో వరి కొయ్యలను తగలబెడుతున్న రైతుల వ్యవసాయ క్షేత్రాలను కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత సందర్శించారు .రైతులకు వరి కొయ్యలను తగలబెట్టడం ద్వారా కలిగే దుష్ప్రభావాలను వివరించారు. వరికొయ్యలను తగలబెట్టడం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బన శాతం తగ్గి కొంతకాలానికి భూమి నిస్సారంగా మారుతుందని తెలియజేశారు. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం ద్వారా 60 కిలోలు కార్బన్ మోనాక్సైడ్ మరియు 1400 కిలోల కార్బన్ డయాక్సైడ్ వాతావరణంలో కలిసిపోతుందని తద్వారా వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని తెలియజేశారు. భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోతాయని, భూమిలోని తేమశాతం



తగ్గుతుందని తెలియజేశారు. కావున రైతులందరూ వరి పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందని, భూమికి అవసరమైన పోషకాలు అందుతాయని, సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని తెలియజేశారు. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా డీకంపోజర్ల వంటివి ఉపయోగించి భూమిలో కలియదున్నాలని సూచించారు. అనంతరం జుజ్జులరావుపేట మరియు మల్లేపల్లి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులందరూ నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు సాయిరాం, వంశీ మరియు రైతులు పాల్గొన్నారు.

# మృతురాలి భౌతిక దేహానికి కౌడగాని రాజేష్ ఖన్నా నివాళి



**వర్ధన్నపేట,నవంబర్23(తరంగాలు):** ఐనవోలు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన మెకిరీ ప్రమీల (75) అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా మృతురాలు ప్రమీల భౌతిక దేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కదం మహేందర్,అంజయ్య, కళ్యాణ్,మెకిరీ రాంబాబు రమేష్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# బిజెపి రైతు,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి




**పాలేరు ఆర్సీ 23నవంబర్ (తరంగాలు).** కేంద్రంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26న ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఈరోజు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పాలేరు డివిజన్ స్థాయి విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చ ఇచ్చిన పిలుపులో భాగంగా గజ్జల వెంకటయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ రైతు నాయకులు తిరుమలయపాలెం మాజీ జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ . ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య. ఏఐపీకేఎస్ రాష్ట్ర నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యంగా రైతులకు మద్దతు ధర మూడు నల్ల చట్టాలను లేబర్ కోడులను వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా ఈనెల 26న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని. 2022 సంవత్సరంలో మహత్తర రైతాంగ పోరాటం ఢిల్లీలో జరిగిన సందర్భంగా రైతులకు కనీస మద్దతు ధర ప్రకటిస్తామని హామీ ఇచ్చిన ఇప్పుడు ఆ విషయాలను బిజెపి కేంద్ర ప్రభుత్వం మర్చిపోయినట్లు వ్యవహరిస్తుందని వారు అన్నారు. ఈ విలేకరుల సమావేశానికి ఏఐపీకే ఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు మట్టి దుర్గాప్రసాద్. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్. ఉన్నాం రాజశేఖర్. పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు గొర్రెపాటి రమేష్. ఏఐపీకేఎస్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి మారుతి మల్లయ్య. అధ్యక్షుడు బానోతు శంకర్. ఏఐకేఎంఎస్ నాయకుడు పేరం వెంకటేశ్వర్లు. టి యు సి ఐ పాలేరు ఏరియా అధ్యక్షులు గోస్ పుల్లయ్య. ఏఐపీకే ఎమ్మెస్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు సోమనపల్లి వెంకటేశ్వర్లు. అమ్మోజు బ్రహ్మచారి. పి వై ఎల్ మండల కార్యదర్శి పరికపల్లి మధు. పిడిఎస్యు మండల నాయకుడు తిమ్మిరి రఘుబాబు. ఇందుర్తి శ్రీనివాస్ రెడ్డి. పోతుగంటి సతీష్. తదితరులు పాల్గొన్నారు. .

# రికార్డ్ విజయం సాధించిన ప్రియాంక గాంధీకి అభినందనలు

**కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య**



**పాలేరుఆర్సీ. 23నవంబర్ (తరంగాలు)** .జార?ండ్ రాష్ట్రంలో ఇండియా కూటమి ఘన విజయం బీజేపీ పార్టీకి చెంపపెట్టు లాంటిదని, దేశంలో మాకు తిరుగే లేదని, మొత్తం మాదే హవ్వా అని విర్రవీగుతున్న బీజేపీ పార్టీకి జార?ండ్ రాష్ట్ర ప్రజలు సరైన బుద్ధి చెప్పారని, కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండలం నాయకులు పెంద్ర అంజయ్య అన్నారు. శనివారం జార?ండ్ తో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన సంధర్భంగా జార?ండ్ రాష్ట్రంలో ఇండియా కూటమికి అక్కడి ప్రజలు మంచి విజయాన్ని అందించారని, జార?ండ్ ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. మహారాష్ట్రలో బీజేపీ పార్టీ చెప్పిన మాయ మాటలను నమ్మి ఓట్లేశారని తెలిపారు. మోసపూరిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీజేపీ తన వక్రబుద్దిని మరోసారి చూపించిదన్నారు. ఈవీఎంలో మోసం జరిగినట్లుగా ప్రతి పక్షపార్టీల ఎంపీలు ఆరోపిస్తున్నారని, అందులో వాస్తవం లేకపోతే బీజేపీ ప్రభుత్వం నిరూపించుకోవాల్సి వస్తుందన్నారు. ప్రియాంక గెలుపు కాంగ్రెస్ యువతకు మలుపు.కేరళా రాష్ట్రం వయినాడ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రియాంక గాంధీ అద్భుతమైన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు పెంద్ర అంజయ్య సంతోషం వ్యక్తం చేశారు. వయినాడ్ ప్రజలు బీజేపీ పార్టీ మాయమాటలను నమ్మకుండా జూనియర్ ఇందిరమ్మ అని భావించే ప్రియాంకా గాంధీకి వయినాడ్ ప్రజలు రికార్డ్ విజయాన్ని అందించారని, కాంగ్రెస్ పార్టీ తరుపున వయినాడ్ ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. 4లక్షల ఓట్లకు పైగా మెజారిటీతో గెలిచిన ప్రియాంక గాంధీ కి అంజయ్య అభినందనలు తెలిపారు. ఈ విజయం కాంగ్రెస్ భవిష్యత్ కు పునాది లాంటిదని,యువతకు మలుపు లాంటిదని అన్నారు. రాబోయే ఢిల్లీ ఎన్నికలతో పాటు భవిష్యత్ లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి కచ్చితంగా విజయం సాధిస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని జోస్యం చెప్పారు.

# వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహించండి




**నర్సంపేట టౌన్ సిఐ రమణమూర్తి**




**నర్సంపేట ఆర్సి నవంబర్ 23 (తరంగాలు)** వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నర్సంపేట టౌన్ సిఐ రమణమూర్తి అన్నారు.వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలో శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో శనివారం రోజున సేఫ్ ఇండియా కార్యక్రమాన్ని విద్యార్థులు హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ రమణమూర్తి మాట్లాడుతూ బైక్ నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని,హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదం జరిగినప్పుడు పాణాలు కాపాడుకోవచ్చని అన్నారు, ఆటో డ్రైవర్లు ప్రజలను ఎక్కించుకునేటప్పుడు ఎక్కువ మందిని ఎక్కించుకోవద్దని, వాహనాలు నడిపేటప్పుడు నెమ్మదిగా వెళ్లాలని సూచించారు, అతివేగం ప్రమాదకరమని అతివేగం వల్ల అనేకమంది మృతి చెందారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఎస్ఐ గూడా అరుణ్ కుమార్, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు శ్రీ చైతన్యస్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ కృషిని గుర్తించిన కేరళ ప్రజలకు ధన్యవాదాలు

**టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**వర్ధన్నపేట,నవంబర్ 23 (తరంగాలు)**వాయినాడు ప్రజలకు సేవ చేయాలని ఆలోచనతో ప్రియాంక గాంధీ ఎన్నికల్లో పోటీ చేశారని ప్రియాంక గాంధీ కృషిని గుర్తించి అత్యధిక మెజార్టీతో గెలిపించిన కేరళ ప్రజలకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ పేర్కొన్నారు ప్రజలు ఏం కోరుకుంటే అదే జరుగుతుందని రాహుల్ గాంధీని ఆశీర్వదించినట్లే సోదరి ప్రియాంకను వాయినాడు ప్రజలు ఆదరించారన్నారు అత్యధిక మెజార్టీతో గెలిచిన ప్రియాంక గాంధీ గారికి తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన అభినందనలు తెలుపుతున్నట్లు వెంకట రమేష్ గౌడ్ తెలిపారు

# జిల్లాస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ క్యాంపుకు ఎంపికైన కొండేటి వైష్ణవి



**వర్ధన్నపేట,23నవంబర్ (తరంగాలు):** జిల్లాస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ ఎంపిక పోటీలలో వర్ధన్నపేట పట్టణానికి చెందిన కొండేటి వైష్ణవి ఎంపికైనట్లు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్దుల్లా, ఉపాధ్యక్షులు మహ్మద్ సాబీర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, వర్ధన్నపేట మండల ప్రధాన కార్యదర్శి నాగెల్లి రవిందర్ లు తెలిపారు.శనివారం వరంగల్ నగరంలోని ఓ సిటీ మైదానంలో నిర్వహించిన సీనియర్ మహిళల కబడ్డీ సెలక్షన్ చేపట్టారు.ఈ సెలక్షన్ క్యాంపుకు వర్ధన్నపేట పట్టణం నుండి నలుగురు మహిళలు పాల్గొనగా కొండేటి వైష్ణవి ఎంపికైనట్లు తెలిపారు.సోమవారం నుండి రంగశాయపేటలో ఈ క్యాంపు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.పిఈటీ, కబడ్డీ అసోసియేషన్ పర్వతగిరి మండల జనరల్ సెక్రటరీ రవీణ, క్రీడాకారులు బరిగెల అరుణ,ఐత మానస,కొండేటి రాధిక, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**హైదరాబాద్,23నవంబర్,(తరంగాలు):**

బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి మండలం,తొర్రూరు బస్టాండ్ అభివృద్ధికి నిధుల మంజూరు చెయ్యాలని కోరినట్లు తెలిపారు.దీనికి మంత్రి సానుకూలంగా స్పందించిన త్వరలోనే నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని అన్నారు.